# కరీంనగర్‌లో ఈ టాయిలెట్స్ ఏర్పాటు అభినందనీయం

## ● ఎంపీ వినోద్ కుమార్

గణేశ్‌నగర్: ప్రధాని నరేంద్రమోదీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి అనుబంధ కార్యక్రమాలు చేపట్టాలనే ఉద్దేశంతో చోళమండలం ఇన్వెస్టమెట్ ఫైనాన్స్ కంపెని తెలంగాణలోని ప్రముఖ స్వచ్ఛంద సంస్థ బాలవికాస్‌కు 97 లక్షల విరాళాన్ని అందించి ఈ ప్రాజెక్టు కరీంనగర్‌లో ప్రారంభించడం అభినందనీయమని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు వినోద్‌కుమార్ అన్నారు. సోమవారం ప్రతిమ హోటల్‌లో ఏర్పాటు చేసిన బాలవికాస, చోళమండలం ప్రతినిధుల ఆధ్వర్యంలో స్వచ్ఛ కరీంనగర్ ప్రాజెక్టు విడుదల, శుభ్రమైన మంచినీటి విడుదల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి శవ్యాప్తంగా పలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తున్నాయన్నారు. అందులో భాగంగా లంగాణలోని బాలవికాస స్వచ్ఛంద సంస్థ ందుకు రావడం కరీంనగర్ ప్రాజెక్టును తీసుకురావడం అభినందనీయమన్నారు. కరీంనగర్ బస్టాండ్‌లో ఈ పథకం ద్వారా అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో నడిచే ఈ టాయిలెట్ ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. హైదరాబాద్ నగరంలో ధనవంతుల ఇంటిలో ఉండే ఈ టాయిలెట్స్ జిల్లాలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఒక్క రూపాయి వేస్తే డోర్ తెరచుకొని తర్వాత ఆటోమెటిక్‌గా శుభ్రం చేసుకుంటుందన్నారు. దీనితో పాటు అందరి దహార్తిని తీర్చేందుకు రూపాయి నాణాలు వేస్తే ఒక్క లీటర్ చల్లని ప్యూరిఫైడ్ నీరువచ్చే విధంగా వాటర్ ప్లాంట్ ద్వారా నీరు అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో కొన్ని గ్రామాలను దత్తత తీసుకొని ఈ పథకం అమలును ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని వారికి సూచించారు. ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన చోళమండలం, బాలవికాస సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఈటాయిలెట్స్, వాటర్ ప్లాంట్ నిర్వహణ బాధ్యతలు అర్హులైన వికలాంగులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యాన్ని పెంచే, మంచి ఆరోగ్యాన్ని అందించేందుకు జిల్లాలోని కొన్ని గ్రామాల్లో సుమారు 250 గ్రామాలకు మెరుగైన టాయిలెట్స్ అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం చోళమండలం, బాలవికాస సంస్థ ప్రతినిధులు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తుల ఉమ, బెజ్జంకి జడ్పీటీసీ శరత్‌రావు, టీఆర్ఎస్ నాయకులు ఓరుగంటి ఆనంద్, చోళమండలం కంపెనీ అగ్రి రూరల్ బిజినెస్ హెడ్ కన్న, డిప్యూటీ మేనేజర్ మహ్మద్ మువావియ, ఎన్‌జీవో సంస్థ ఎన్సల్టెంట్ హేమంతకుమార్, బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగిరెడ్డి శౌరిరెడ్డి, ప్రోగ్రాం మేనేజర్ లత, ప్రోగ్రాం ఆఫీసర్ మంజుల, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ, ఎంపీపీ, బాలవికాస డెవలప్‌కమిటీ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.




ఈ టాయిలెట్స్ ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఎంపీ వినోద్ కుమార్